www.nagaranijam.com

PRGI/RNI NO: APTEL/2013/54450




# నగరనిజం

www.nagaranijam.com

అక్షరనిజం నగరనిజం

తెలుగు దిన పత్రిక

NN TV TELANGANA నగర నిజం

| సంపుటి : 14 | సంచిక :15 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 8 బుధవారం, ఏప్రిల్ 2026 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 14 | Issue : 15 | Rangareddy | Editor : Yela.Purushotham | 8 Wednesday , APRIL 2026 | Pages : 4 + | Price : 3/- |

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## ఆర్ఎస్ఎస్ భావజాలం దేశానికే ప్రమాదకరం



- సీపీఐ జాతీయ నేత నారాయణ
- ప్రజాస్వామ్య వ్యవస్థలను మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని నారాయణ మండిపాటు
- శంషాబాద్‌లో జోలే పట్టి పార్టీ కోసం ప్రజల నుండి విరాళాలు సేకరించిన నారాయణ





**రాజేంద్రనగర్, ఏప్రిల్ 7 (నగరనిజం ప్రతినిధి):** కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న ఆర్ఎస్ఎస్ భావజాలంతో దేశానికి పెనుముప్పు పొంచి ఉందని సీపీఐ జాతీయ కంట్రోల్ కమీషన్ చైర్మన్ నారాయణ ఆందోళన వ్యక్తం చేశారు.సీబీఐ, చీఫ్ ఎలక్షన్ కమీషన్, న్యాయవ్యవస్థ నుండి మొదలుకొని చివరికి రాష్ట్రపతిని సైతం మోడీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ భావజాలంతో ప్రభావితం చేస్తోందని నారాయణ ఆరోపించారు. మరోవైపు కార్పొరేట్ సంస్థలు తమ బ్లాక్ మనీని వైట్ మనీగా మార్చుకోవడానికి అధికార పార్టీలకు విరాళాలు ఇస్తున్నాయని, కమ్యూనిస్టు పార్టీలు మాత్రం పేద ప్రజలను నమ్ముకొని వారు ఇచ్చే విరాళాలతో పార్టీని నడుపుతున్నామని ఆయన స్పష్టం చేశారు. గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ పరిధిలోని శంషాబాద్ లో మంగళవారం నాడు సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన ఇంటింటికి సీపీఐ కార్యక్రమంలో ఆ పార్టీ జాతీయ కంట్రోల్ కమీషన్ చైర్మన్ డాక్టర్ నారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు, పార్టీ జిల్లా నేత ఆర్ యాదగిరి, శంషాబాద్ మండల కార్యదర్శి నర్రాగిరి తదితర నేతలతో కలిసి శంషాబాద్ లో పాదయాత్రగా బయలుదేరిన నారాయణ.... వివిధ హోటల్స్, టిఫిన్ సెంటర్లు, పాన్ షాపుతో పాటు బస్టాప్ వద్ద ప్రజల వద్దకు వెళ్లి జోలె పట్టి పార్టీ కోసం విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన నారాయణ.... నరేంద్ర మోడీ ప్రభుత్వం పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మోడీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ భావజాలంతో ప్రజాస్వామ్య వ్యవస్థలన్నింటినీ ప్రభావితం చేస్తోందని మండి పడ్డారు. సీబీఐ,ఈడీ, చీఫ్ ఎలక్షన్ కమీషన్, న్యాయవ్యవస్థలు సహా చివరికి భారత రాష్ట్రపతిని సైతం ఆర్ఎస్ఎస్ భావజాలానికి గురిచేస్తున్నారని నారాయణ ఆరోపించారు. భారత రాష్ట్రపతిగా ఉన్న ఒక ఆదివాసి బిడ్డ ద్రౌపది ముర్ము మోడీ ప్రభుత్వం ఆదివాసీ బిడ్డలకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన బిల్లుకు ఆమోదం తెలపడం బాధాకరమన్నారు. కార్పొరేట్ సంస్థలు తమ వ్యక్తిగత లాభం కోసం అధికార పార్టీలకు మడుగులొత్తుతున్నాయని, తమ బ్లాక్ మనీని వైట్ మనీగా మార్చుకోవడానికి దేశవ్యాప్తంగా అధికార పార్టీలకు పెద్ద ఎత్తున విరాళాలు ఇస్తున్నాయని నారాయణ ఆరోపించారు. కార్పొరేట్ సంస్థలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీలు పోరాటాలు సాగిస్తాయని, పేదల పక్షాన నిలిచి ఆందోళన చేస్తాయని ఆయన గుర్తు చేశారు. కమ్యూనిస్టు పార్టీలు కార్పొరేట్ సంస్థలకు వ్యతిరేకంగా పోరాటాలు చేస్తుండడం వల్లనే ఆ సంస్థలు కమ్యూనిస్టు పార్టీలకు విరాళాలు ఇవ్వడానికి వెనుకంజ వేస్తాయని నారాయణ విమర్శించారు.కార్పొరేట్ సంస్థల అండలేకున్నప్పటికీ పేద ప్రజల అండ తమకు ఉన్నదని, వారు ఇచ్చే విరాళాలతోనే తమ పార్టీని కొనసాగిస్తామని నారాయణ ప్రకటించారు. ఈ నేపథ్యంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇంటింటికి సీపీఐ అనే కార్యక్రమంతో ప్రజల వద్దకు వెళ్లి వారి నుండి స్వచ్ఛందంగా విరాళాలు సేకరిస్తున్నట్లు నారాయణ ప్రకటించారు. భారత గడ్డపై భారత కమ్యూనిస్టు పార్టీ పురుడు పోసుకొని వందేళ్లు అవుతోందని, అయితే అధికారంలో లేకపోయినా నిరంతరం తాడిత, పీడిత ప్రజలతోపాటు శ్రామిక వర్గానికి అండగా నిలిచి పోరాటాలు చేస్తున్నట్లు ఆయన గుర్తు చేశారు. అమెరికాకు దాసోహమైన ప్రధాని మోడీ–నారాయణ విమర్శ విశ్వ గురువుగా చెప్పుకునే నరేంద్ర మోడీ గతంలో ఏ ప్రధాని కూడా చేయని రీతిలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు దాసోహం అయ్యారని నారాయణ విమర్శించారు. ట్రంప్ చెప్పిందే వేదమన్నట్లుగా మోడీ వ్యవహరిస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు.

### పేదల నుండి భూములు లాక్కుంటే ఉద్యమాలు తప్పవు: నారాయణ హెచ్చరిక

పేద ప్రజల నుండి ప్రభుత్వ అసైన్మెంట్, సీలింగ్ భూములను ప్రభుత్వాలు లాక్కుంటే ప్రజలకు అండగా నిలిచి ఉద్యమాలు చేపడతామని నారాయణ ప్రకటించారు. ఆ దిశగా ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని ఆయన పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు, జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు, మాజీ జిల్లా కార్యదర్శి పుస్తకాల నర్సింగరావు, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు, జిల్లా కార్యవర్గ సభ్యులు రాచమల్ల యాదగిరి, పార్టీ మండల కార్యదర్శి నర్రాగిరి, ఏఐటీయూసీ మండల కార్యదర్శి గిలకరాజు, పార్టీ నేతలు నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్‌కు సింగిల్ డిజిట్ ఖాయం



- హరీష్ రావు
- రేవంత్ రెడ్డి మళ్లీ సీఎం అవుతానని పగటి కలలు కంటున్నారని హరీష్ రావు ఎద్దేవా
- అన్ని వర్గాలను రేవంత్ రెడ్డి మోసం చేశారని హరీష్ రావు తో పాటు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ధ్వజం
- రాష్ట్ర ప్రజలంతా మరోసారి కేసీఆర్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని హరీష్ రావు వ్యాఖ్య
- మాజీ మంత్రులు హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు సహా గులాబీ నేతల అరెస్టు
- అప్పా జంక్షన్ నుండి శంషాబాద్ పోలీస్ స్టేషన్ కు తరలింపు
- హరీష్ రావు, ఎర్రబెల్లి, సబితా ఇంద్రారెడ్డి అరెస్టును నిరసిస్తూ శంషాబాద్ పీఎస్ ముందు గులాబీ దండు ఆందోళన
- మధ్యాహ్నం తర్వాత వ్యక్తిగత పూచీ కత్తు పై నేతల విడుదల





**రాజేంద్రనగర్, ఏప్రిల్ 7 (నగరనిజం ప్రతినిధి):**రాష్ట్రానికి మరోసారి సీఎం అవుతానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పగటి కలలు కంటున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ హరీష్ రావు విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీకి సింగల్ డిజిట్ ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. మరోవైపు నిరుద్యోగులు, పోలీసులు సహా అన్ని వర్గాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోసం చేసిందని హరీష్ రావు తో పాటు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం నాడు పరిగిలో రైతాంగాన్ని కలుసుకోవడానికి వెళ్తున్న హరీష్ రావుతో పాటు మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సబితా ఇంద్రారెడ్డి తో పాటు పలువురు మాజీ ఎమ్మెల్యేలను పోలీసులు అరెస్టు చేశారు. రాజేంద్రనగర్ పరిధిలోని అప్పా జంక్షన్ వద్ద గులాబీ నేతలను అరెస్టు చేసిన పోలీసులు.... అనంతరం వారిని శంషాబాద్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. హరీష్ రావు తోపాటు ఎర్రబెల్లి దయాకర్ రావు, సబితా ఇంద్రారెడ్డి తదితర నేతలను శంషాబాద్ పీఎస్ కు తరలించారని సమాచారం అందుకున్న గులాబీ నేతలు.... శంషాబాద్ పోలీస్ స్టేషన్ వద్దకు భారీగా తరలివచ్చారు. నేతల అరెస్టులు నిరసిస్తూ పిఎస్ ఎదుట బైఠాయించి ఆందోళన చేపట్టారు. దీంతో పోలీస్ స్టేషన్ వద్ద కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. గులాబీ శ్రేణులు ఆందోళన నేపథ్యంలో పోలీస్ స్టేషన్ వద్ద భారీగా పోలీసు బలగాలను మోహరించారు. అనంతరం మధ్యాహ్నం రెండు గంటలకు అరెస్టు చేసిన నేతలను పోలీసులు వ్యక్తిగత పూచికత్తుపై వదిలిపెట్టారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ వద్ద మీడియాతో మాట్లాడిన హరీష్ రావు..... రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆచరణ సాధ్యం కానీ హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం.... వంద రోజుల్లోనే ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తామని ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. ఆరు గ్యారెంటీలతోపాటు ప్రజలకు ఇచ్చిన హామీలను వంద రోజుల్లో అమలు చేస్తామని బాండ్ పేపర్ల పై రాసి ఇచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం... మూడేళ్లు కావస్తున్నా ఇచ్చిన హామీలను నెరవేర్చలేక చేతులు ఎత్తేసిందని ఆరోపించారు. ఉద్యోగులు నిరుద్యోగులు, విద్యార్థులు,రైతాంగంతో పాటు చివరికి పోలీసులను సైతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోసం చేసిందని హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పోలీసులకు అన్ని రకాల అలవెన్సులతో పాటు ఒక్కో పోలీస్ స్టేషన్ ఖర్చులకోసం నెలకు 75000 మంజూరు చేసిందని ఆయన గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిజస్వరూపాన్ని గుర్తించిన ప్రజలు మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని హరీష్ రావు వ్యాఖ్యానించారు. మరోవైపు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి. ప్రతిపక్ష పార్టీ నేతలు రైతులను కలుసుకోవడానికి వెళుతుంటేనే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వణుకు మొదలైందని, అందువల్లనే పరిగి లో రైతాంగాన్ని కలుసుకోవడానికి వెళ్తున్న తమను అక్రమంగా అరెస్టు చేశారని సబితా ఇంద్రారెడ్డి ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు మంచి చేసినప్పుడు భయపడాల్సిన అవసరం ఏమిటని సబితా ఇంద్రారెడ్డి ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ఎన్ని జిమ్మిక్కులు చేసినా సరే అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు జరిగినా సరే కేసీఆర్ సారథ్యంలో మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆమె విశ్వాసం ప్రకటించారు. పరిగిలో భూములు కోల్పోతున్న రైతులు గత కొన్ని రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారని, వారిని పరామర్శించడానికి వెళ్తున్న తమను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం శోచనీయమన్నారు. రైతులను పరామర్శించేందుకు వెళ్తున్న వారిని అరెస్టు చేయమని ప్రకటించిన రేవంత్ ప్రభుత్వం.... ఉదయం 6 గంటల నుండి తమ ఇళ్ల వద్ద పోలీసు బలగాలను మోరించి నిర్బంధాలకు గురిచేసి అరెస్టు చేయడం పట్ల సబితా ఇంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, శంషాబాద్ మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్, పెద్ద షాపూర్ మాజీ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు చిలకమర్రి నరసింహ (ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు), కొనమొల్ల శ్రీనివాస్,కొలను ప్రదీప్ రెడ్డి,దిద్యాల శ్రీనివాస్, మంచర్ల మోహన్ రావు, కూచిరెడ్డి శంకర్ రెడ్డి, చక్రధర్ రెడ్డి, చిన్న గండు రాజేందర్, రమేష్, గుంటి చరణ్, చిలకమర్రి పరంధాములు తదితర పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెడిసిటీ వైద్య విజ్ఞాన సంస్థలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలు





● మానవ, జంతు, పర్యావరణ పరిరక్షణే ధ్యేయం:

## 'ఏక ఆరోగ్య' విధానంపై వైద్య నిపుణుల పిలుపు

**మేడ్చల్, ఏప్రిల్ 7(నగర నిజం)** ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని ఘనపూర్ మెడిసిటీ వైద్య విజ్ఞాన సంస్థ (మిమ్స్)లో ఆదివారం ఘనంగా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ ఏడాది లి"ఆరోగ్యం కోసం అందరం – శాస్త్ర విజ్ఞానానికి అండగా"లి అనే నినాదంతో వైద్య విద్యార్థులకు అవగాహన సదస్సులు మరియు వివిధ పోటీలను చేపట్టారు.

## శాస్త్రీయ పరిశోధనలతోనే ఆరోగ్య రక్షణ

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో సామాజిక వైద్య విభాగపు సహాయ ఆచార్యులు లిడా. అంకుష్ పవార్లి ప్రసంగిస్తూ.. వైద్య రంగంలో శాస్త్రీయ ఆధారాలు, నిరంతర పరిశోధనల ప్రాముఖ్యతను వివరించారు. మానవ ఆరోగ్యంతో పాటు జంతువుల మరియు పర్యావరణం యొక్క ఆరోగ్యం ముడిపడి ఉందని, వీటిని కలిపి రక్షించే లి'ఏక ఆరోగ్య' లి విధానాన్ని ప్రోత్సహించాలని ఆయన సూచించారు. మరో ఆచార్యులు లిడా. హేమలతలి మాట్లాడుతూ, ఆధునిక ప్రసార మాధ్యమాల ద్వారా ప్రజలకు ఆరోగ్య నియమాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

## పర్యావరణం బాగుంటేనే మానవాళికి క్షేమం

కళాశాల ఉపాధ్యక్షులు లిడా. శైలేంద్రలి మాట్లాడుతూ, ప్రకృతిని విస్మరించి కేవలం మానవ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం సాధ్యం కాదని కరోనా కాలం నిరూపించిందని అన్నారు. జంతువుల నుండి వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మన చుట్టూ ఉన్న పర్యావరణాన్ని కాపాడుకోవాలని కోరారు.

## విజేతలకు బహుమతుల ప్రదానం

విద్యార్థులకు నిర్వహించిన ముగ్గుల పోటీలు, క్విజ్ మరియు డిజిటల్ పోస్టర్ల తయారీ పోటీలలో విజేతలకు కళాశాల అధ్యక్షులు లిడా. దేవేంద్ర సింగ్ నేగి, ఉపాధ్యక్షులు లిలిడా. శైలేంద్రలి బహుమతులు అందజేశారు. ముగ్గుల పోటీలో శిరిచందన బృందం, పోస్టర్ తయారీలో హర్ష పండిత్ ప్రతిభ కనబరిచారు. ఈ కార్యక్రమంలో సామాజిక వైద్య విభాగపు అధిపతి లిడా. లియోవాజ్, ఆచార్యులు లిలిడా. ఈనాక్షి, స్త్రీ రోగ ప్రసూతి విభాగపు అధిపతి లిలిడా. కల్పన, లిలిడా. పవన్ కుమార్ శర్మలి మరియు పెద్ద సంఖ్యలో వైద్య, నర్సింగ్, అనుబంధ వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎస్ఎస్ సీ మూల్యాంకన రేట్లు వెంటనే చెల్లించాలి




**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 7 ( నగరనిజం ) :** గత సంవత్సరం ఎస్ఎస్ సీ మూల్యాంకన రేట్లు వెంటనే చెల్లించాలని జిల్లా ఉపాధ్యాయ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గత సంవత్సరం ఎస్ఎస్ సీ మూల్యాంకన రేట్లు వెంటనే చెల్లించాలని జిల్లా ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం మూల్యాంకన కేంద్రం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. మూల్యాంకన కేంద్రంలో కనీస సౌకర్యాలు కల్పించాలని ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి సుశీందర్ రావుకు వినతి పత్రాన్ని సమర్పించారు. మూల్యాంకన రేట్లు పెంచాలని, సెలవులలో పని చేసినందుకు సీసీఎల్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టియూ, పీఆర్టీయూ, యూటీఎఫ్, టీపీయూఎస్, టీఆర్టీఎఫ్, ఎస్ఎల్టీఏ, ఆర్యూపీపీ సంఘాల నాయకులు ప్రవీణ్, పాండురంగారెడ్డి, మహేందర్ రెడ్డి, కృష్ణారెడ్డి, గోపాల్, వెంకటప్ప, కాశీరావు, రమేష్, బషీర్, రమేష్, ఇస్మాయిల్, మహేష్, నవీన్, వెంకటయ్య, విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు.


# కేరళలో బీజేపీ 'జీరో సీట్ల పార్టీ'...

● ఆ పార్టీకి ఓటు వేస్తే వృథా: శశిథరూర్ కీలక వ్యాఖ్యలు


**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 7 (నగర నిజం ప్రతినిధి):** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో బీజేపీ ఒక 'జీరో సీట్ల పార్టీ' అని, ప్రస్తుతం అసెంబ్లీలో ఆ పార్టీకి ప్రాతినిధ్యం లేదని ఎద్దేవా చేశారు. ఒకవేళ ఆ పార్టీ అద్భుతం చేసి ఒకటి, రెండు లేదా మూడు సీట్లు గెలిచినా, ప్రభుత్వం ఏర్పాటులో మాత్రం బీజేపీ ఏమాత్రం ప్రభావం చూపలేదని ఆయన స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ కేరళలో తరచూ పర్యటిస్తున్నప్పటికీ, ఆ ప్రభావం రాష్ట్ర ఎన్నికలపై ఉండదని అన్నారు. "ప్రధాని మోదీ ఇక్కడ ముఖ్యమంత్రి కారు కదా అని ప్రజలకు బాగా తెలుసు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి లభించే ఆదరణ, రాష్ట్ర ప్రభుత్వాన్ని నిర్ణయించే అసెంబ్లీ ఎన్నికల్లో కనిపించదు" అని థరూర్ విశ్లేషించారు. ఈ నేపథ్యంలో, వామపక్ష ప్రజాతంత్ర కూటమి (ఎల్డీఎఫ్) ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత ఓట్లను బీజేపీకి వేసి వృథా చేసుకోవద్దని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో మార్పు కోరుకునేవారు యూడీఎఫ్‌కు ఓటు వేయాలని, తద్వారా బలమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు.

# కామ్రేడ్ నారాయణకు విరాళం ఇచ్చిన గులాబీ నేత చిలకమర్రి నరసింహ

● నరసింహను అభినందించిన సీపీఐ జాతీయ నేత డాక్టర్ నారాయణ



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 7 (నగరనిజం ప్రతినిధి):** బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, ఎస్సీ ఎస్టీ కమీషన్ మాజీ సభ్యుడు చిలకమర్రి నరసింహ భారత కమ్యూనిస్టు పార్టీకి తన వంతు సాయంగా విరాళం ఇచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కంట్రోల్ కమీషన్ చైర్మన్ డాక్టర్ నారాయణ మంగళవారం నాడు శంషాబాద్ లో పర్యటించి ప్రజల నుంచి స్వచ్ఛందంగా విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా శంషాబాద్ లోని ఓ హోటల్లో కస్తమర్ల వద్దకు వెళ్లి నారాయణ విరాళాలు సేకరిస్తుండగా అదే హోటల్లో గులాబీ పార్టీ రాష్ట్ర నేత, ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు చిలకమర్రి నరసింహ అల్పాహారం స్వీకరిస్తున్నారు. ఇంతలో నరసింహ వద్దకు వెళ్లిన నారాయణ... పార్టీ లైన్ ను వివరిస్తూ తోచిన సాయం చేయాలని పార్టీ కోసం విరాళం అడిగారు. సీపీఐ పార్టీ జాతీయ నేత నారాయణ వచ్చి విరాళం అడగడంతో కాదన లేకపోయిన గులాబీ పార్టీ సీనియర్ నేత చిలకమర్రి నరసింహ.... తన పర్సులో ఉన్న కొంత డబ్బును నారాయణ చేతిలో ఉన్న విరాళాల డబ్బాలో వేశారు. ఇందుకు నారాయణ నరసింహ అభినందిస్తూ.... ముందుకు కదిలారు.





## హయత్ నగర్‌లో డిఫెన్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన భవన ప్రారంభోత్సవం





**హయత్ నగర్, ఏప్రిల్ 7 (నగర నిజం):** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని డిఫెన్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాలనీల అభివృద్ధికి వెల్ఫేర్ అసోసియేషన్లు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించడంలో ఇలాంటి సంఘాలు ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సామ తిరుమల రెడ్డి, నవజీవన్ రెడ్డి, డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు చెన్నగోని శ్రీధర్ గౌడ్, భాస్కరసాగర్, మల్లేష్, దీపావళి శ్రవణ్ తదితర నాయకులు పాల్గొన్నారు. అలాగే కాలనీ అధ్యక్షులు సురేష్, ఉపాధ్యక్షులు నరసింహ, జనరల్ సెక్రటరీ నరేందర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ నరేంద్ర స్వరూప్, కోశాధికారి గిరిధర్ రెడ్డి మరియు కాలనీ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## పాలేమోని చంద్రశేఖర్ భౌతిక కాయానికి సీపీఐ(ఎం) నివాళి



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 7 ( నగరనిజం ) :** పాలేమోని చంద్రశేఖర్ అకాల మరణం ఎంతో బాధాకరమని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి.అంజయ్య అన్నారు. యాచారం మండలం కురుమిద్ద గ్రామానికి చెందిన పాలేమోని చంద్రశేఖర్ అనారోగ్యంతో మృతి చెందాడు. మంగళవారం విషయం తెలుసుకున్న సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పి.అంజయ్య ఆయన యొక్క భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... చంద్రశేఖర్ మరణం ఎంతో దిగ్ర్భాంతికి గురి చేసిందన్నారు. ఆయన మృతి కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన అందరితోనూ ఎంతో ఆప్యాయంగా ఉండేవాడని గుర్తు చేశారు. నిజంగా ఆయన మరణం తమ హృదయాలను కనచి వేసిందన్నారు. ఆయన పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని వేడుకున్నారు. కుటుంబ సభ్యులకు సీపీఎం పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో గ్రామస్థులు దండే అంజయ్య, దండే మల్లేశ్, కుమారాచారి, శ్రీనివాస్, పి.యాదయ్య, తదితరులున్నారు.

# విరాళం అడిగిన కామ్రేడ్ నారాయణ....జేబులో ఉన్నదంతా విరాళం ఇచ్చిన యువకుడు

- ఆశ్చర్యపోయిన కామ్రేడ్ నారాయణ
- శంషాబాద్ లోని ఓ హోటల్ లో టిఫిన్ చేస్తున్న ఎల్బీనగర్ వాసి వద్దకు వెళ్లి విరాళం అడిగిన నారాయణ
- నారాయణ ను చూడగానే జేబులో ఉన్న డబ్బులన్నీ తీసి విరాళంగా అందించిన యువకుడు
- యువకుడిని అభినందించిన సీపీఐ జాతీయ నేత డాక్టర్ నారాయణ



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 7 (నగరనిజం ప్రతినిధి):** గడప గడపకూ సీపీఐ అనే నినాదంతో శంషాబాద్ లో పర్యటించిన సీపీఐ జాతీయ కంట్రోల్ కమీషన్ చైర్మన్ డాక్టర్ నారాయణ కు వింత అనుభవం ఎదురయింది. మంగళవారం నాడు శంషాబాద్ లో పర్యటించిన డాక్టర్ నారాయణ.... పలు హోటల్స్, రెస్టారెంట్లు, టీ స్టాళ్లకు వెళ్లిన నారాయణ.... నేరుగా కస్టమర్ల వద్దకు వెళ్లి ముకుళిత హస్తాలతో చేతులు జోడించి మరీ విరాళాలు అడిగారు. అయితే నారాయణతోపాటు కమ్యూనిస్టు నేతల బృందం శంషాబాద్ లోని శ్రీ వెంగమాంబ హోటల్ లోకి ఎంటర్ అవ్వగానే అల్పాహారం చేస్తున్న ఎల్బీనగర్ వాసి ఒకరు లేచి నారాయణకు నమస్కారం చెప్పారు. నారాయణ చేతిలో విరాళాల డబ్బులు చూసిన అతను..... వెనకా ముందు ఏమీ ఆలోచించకుండా తలు జేబులో ఉన్న డబ్బులు అన్నింటిని తీసి నారాయణ చేతిలో ఉన్న విరాళాల డబ్బాలో వేయడంతో నారాయణ ఆశ్చర్యపోయారు. అంతేకాకుండా నారాయణతో తన స్నేహితుడి జేబులో నుండి సైతం డబ్బులు తీయించి నారాయణ చేతిలో ఉన్న విరాళాల డబ్బాలో వేయించి తన ప్రత్యేకతను చాటుకున్నాడు. అతను జేబులో ఉన్న డబ్బులు అన్నింటినీ విరాళాల డబ్బాలో వేస్తుంటే మరి మీ అవసరానికి డబ్బులు కావాలి కొన్ని డబ్బులు అయినా మీ వద్ద ఉంచుకోండి అంటూ నారాయణ సదరు యువకుడికి సలహా ఇవ్వబోయారు. అయితే అతను మాత్రం ఏమీ పర్వాలేదు అండి మీకు విరాళం ఇవ్వడమే నాకు సంతోషం అంటూ జేబులో ఉన్న డబ్బులు అన్నింటినీ విరాళంగా సమర్పించడంతో నారాయణ కళ్ళు చమార్చాయి. దీంతో అతనికి ధన్యవాదాలు తెలుపుతూ నారాయణ ముందుకు కదిలారు.....





## నియోజకవర్గ అభివృద్ధి పనులపై కమిషనర్‌తో భేటీ అయిన బండి రమేష్





**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 7 (నగర నిజం ప్రతినిధి):** కూకట్పల్లి నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల మెరుగుదలపై టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ మంగళవారం సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్ సృజనను కలిసి పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు బస్తీలలో నివసిస్తున్న నిరుపేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా రహదారులు సరిగా లేకపోవడం, డ్రైనేజీ వ్యవస్థ దెబ్బతినడం, తాగునీటి సరఫరా సక్రమంగా లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఇదే పరిస్థితి మధ్యతరగతి ప్రజలు నివసించే కొన్ని కాలనీల్లో కూడా కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రజల రోజువారీ జీవన ప్రమాణాలు మెరుగుపడాలంటే ఈ మౌలిక వసతుల అభివృద్ధి అత్యవసరమని పేర్కొన్న రమేష్, సమస్యలు ఉన్న ప్రాంతాలను గుర్తించి ప్రాధాన్య క్రమంలో పనులను చేపట్టాలని కోరారు. ముఖ్యంగా వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో డ్రైనేజీ వ్యవస్థను సక్రమంగా ఏర్పాటు చేయడం, రహదారులను పునరుద్ధరించడం, తాగునీటి సరఫరాను నిరంతరం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా బస్తీల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలను వినియోగంలోకి తీసుకుని కమ్యూనిటీ హాల్స్ నిర్మించాలని ఆయన ప్రతిపాదించారు. ఈ హాల్స్‌ను స్థానిక ప్రజల సమావేశాలు, సామాజిక కార్యక్రమాలు, మహిళా సంఘాల కార్యకలాపాలకు ఉపయోగపడే విధంగా అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఇది స్థానిక సమాజ అభివృద్ధికి దోహదం చేస్తుందని అభిప్రాయపడ్డారు. గతంలో ప్రారంభమై మధ్యలో నిలిచిపోయిన అభివృద్ధి పనులను వెంటనే పునఃప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని, అలాగే ఇప్పటికే ఆమోదం పొందిన కానీ ప్రారంభం కాని పనులను ఆలస్యం లేకుండా ప్రారంభించాలని రమేష్ కమిషనర్‌ను విజ్ఞప్తి చేశారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు చురుకుగా వ్యవహరించాలని కూడా కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గాలి బాలాజీ, లక్ష్మయ్య, గొట్టిముక్కల వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొని తమ తమ ప్రాంతాల్లోని సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. నియోజకవర్గ అభివృద్ధికి సమన్వయంతో పని చేస్తామని వారు తెలిపారు.

# మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి నిండూ నూరేళ్ళు వర్ధిల్లాలి

- బీఆర్ఎస్ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు జెర్కోని రాజు
- ఘనంగా మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 7 ( నగరనిజం ) :** బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి నిండూ నూరేళ్ళు చల్లగా వర్ధిల్లాలని బీఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులు జెర్కోని రాజు ఆకాంక్షించారు. ఈ మేరకు మంచి రెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని మంగళవారం ఇబ్రహీం పట్నం మున్సిపల్ కేంద్రంలో దేవేందర్, ఇంద్రారెడ్డి నగర్ కాలనీల్లో గుడిసెలలో నివసిస్తున్న సుమారు 100 మందికి నిత్య వసర సరుకులను పంపిణీ చేశారు. అనం తరం ఇబ్రహీంపట్నం కట్టమైసమ్మ తల్లి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, వినోబానగర్ మాతాపితరుల సేవా సదన్, స్ఫూర్తి జ్యోతి ఫౌండేషన్ ఆశ్రమంలో కేక్ కట్ చేసి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన విభాగం అధ్యక్షులు జెర్కోని రాజు మాట్లాడుతూ... మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి నిండు నూరేళ్ళు చల్లగా వర్ధిల్లాలని ఆ భగవంతున్ని వేడుకు న్నారు. బీఆర్ఎస్ పార్టీకి, ప్రజా సంక్షేమా నికి ఆయన చూపుతున్న కార్యదక్షిత ఆదర్శనీయమని కొనియాడారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవా లని, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాల కు ఎదగాలని, రాజకీయాల్లో ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. బంటన్న ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రజా సేవ లో ఎల్లప్పుడూ ముందుండాలని ఆకాంక్షిం చారు. ఇబ్రహీంపట్నం మున్సిపల్ పీఠం బీఆర్ఎస్ కైవసం చేసుకోవడంలో ఆయన పాత్ర కీలకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మున్సిపల్ కౌన్సిలర్లు కొండిగారి త్రిలోక్, కొంద్రు ప్రవీణ్, బీఆర్ఎస్వి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పి.రాజ్ కుమార్, నాయకులు ఏనుగు భరత్ రెడ్డి, నూకల అశోక్, దయాచారి, కరుణాకర్, ముత్యాల వినోద్, బొర్ర రమేష్, కొంద్రు మహేష్, యాచారం సురేష్, చెనమోని శివ, ఉదయ్, జలంధర్, మల్లేశ్, రవి, సతీష్, సన్నీ, అజయ్, మహేష్, లడ్డూ, సాయి, పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

- శేరిలింగంపల్లి ప్రజలకు అందుబాటులో టీపీసీసీ జనరల్ సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 7 (నగర నిజం ప్రతినిధి):** స్వార్థ రాజకీయాలకు అతీతంగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తూ, ప్రభుత్వ పథకాలను శేరిలింగంపల్లి ప్రజలకు చేరవేయడమే తన లక్ష్యమని టీపీసీసీ జనరల్ సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్ స్పష్టం చేశారు. పదవులు, ఆస్తుల కోసం కాకుండా ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే నాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ప్రతిరోజూ ఉదయం నుంచే తన కార్యాలయంలో అందుబాటులో ఉంటూ ప్రజలను కలుసుకుని వారి సమస్యలను నేరుగా తెలుసుకుంటున్న ఆయన, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం కోసం కృషి చేస్తున్నారు. ఈ విధంగా ప్రజల మధ్య నిత్యం మమేకమై సేవలందిస్తున్న జగదీశ్వర్ గౌడ్ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఐకానిక్ నాయకుడిగా ఎదుగుతున్నారని ప్రజలు ప్రశంసిస్తున్నారు. ప్రజల సమస్యలపై చిత్తశుద్ధితో స్పందిస్తూ, అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్న ఆయన సేవలు మరింత విస్తృతంగా కొనసాగాలని స్థానికులు ఆకాంక్షిస్తున్నారు.





# మాజీ ఎంపీ తులసీరాం కోడలు వర్రీ సునీత గుండెపోటుతో మృతి





- సునీతకు ఘనంగా నివాళి అర్పించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి సహా వివిధ పార్టీల నేతలు
- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు సునీత మేన కోడలు
- యూత్ కాంగ్రెస్ నేత వర్రీ లలిత్ కుమార్ కు వివిధ పార్టీ నేతల పరామర్శ
- వీటి విజయ్ కుమార్ తోపాటు సునీత కుటుంబ సభ్యులను పరామర్శించిన స్పీకర్

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 7 (నగరనిజం ప్రతినిధి):** దివంగత మాజీ ఎంపీ వి తులసీరామ్ కోడలు, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మేనకోడలు వర్రీ సునీత గుండెపోటుతో మృతి చెందారు. గుండెపోటుతో మృతి చెందిన సునీత రాజేంద్రనగర్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ సీనియర్ నేత వర్రీ లలిత్ కుమార్ కు తల్లి కాగా.... స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు స్వయానా మేనకోడలు. అంతేకాకుండా దివంగత సునీత రాజేంద్రనగర్ తొలి మున్సిపల్ చైర్మన్ దివంగత వీటి ప్రకాష్ సతీమణి కూడా. అంతేకాకుండా భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత వీటి విజయ్ కుమార్ కు సునీత స్వయానా వదిన. ఈ నేపథ్యంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తో పాటు వివిధ పార్టీలకు చెందిన నేతలు సునీత భౌతికకాయానికి ఘనంగా నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాజేంద్రనగర్ మున్సిపల్ తొలి మాజీ చైర్మన్ తివంగత వీటి ప్రకాష్ సతీమణి, మాజీ ఎంపీ దివంగత వి తులసీరామ్ కోడలు అయిన సునీత మంగళవారం ఉదయం ఉన్నట్లుండి గుండెపోటుకు గురయ్యారు. ఆసుపత్రికి తరలించే లోపు ఆమె తుది శ్వాస విడిచారు. గుండెపోటుతో మృతి చెందిన వర్రీ సునీత తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు స్వయానా మేనకోడలు. మరోవైపు ఆమె కుమారుడు లలిత్ కుమార్ ప్రస్తుత యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడిగా కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం నాడు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి తో పాటు శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు తలారి అశోక్ కుమార్, తలారి శ్రీరామ్, భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత జోగు రవి, కాంగ్రెస్ సీనియర్ నేతలు మహమ్మద్ నజీర్ బాయ్, గుంటి ప్రవీణ్ అలియాస్ మిట్టు, జిపి పాల్సన్,సుల్తాన్ పల్లి మాజీ సర్పంచ్ దండు ఇస్తారి తదితర నేతలు సునీత భౌతిక కాయానికి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత వీటి విజయ్ కుమార్ తో పాటు దివంగత సునీత కుమారుడైన యూత్ కాంగ్రెస్ నేత వర్రీ లలిత్ కుమార్ తదితర కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం సాయంత్రం శంషాబాద్ సమీపంలోని గగన్ పహాడ్ వద్ద వారి నివాసం వెనకాల కుటుంబ సభ్యుల అస్సలు నయనాల మధ్యన దివంగత సునీత అంత్యక్రియలను నిర్వహించారు.

## ఘనంగా ఆదర్శ విద్యాలయం పాఠశాలలో ఆంగ్ల ఫెస్ట్

**రంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 7 ( నగరనిజం ) :** కేశంపేట్ ఆదర్శ విద్యాలయం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో మరియు ఈఈఎల్ఎల్ లాబ్ వ్యవస్థాపకులు వెంకట్ ఆంగ్ల ఫెస్ట్ కార్యక్రమాన్ని విద్యార్థుల ఉత్సాహం నడుమ మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆంగ్ల భాష పట్ల ఆసక్తిని పెంపొందించడం, వారి కమ్యూనికేషన్ నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ప్రధాన ఉద్దేశంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆంగ్లంలో స్కిట్స్, పాటలు మరియు నృత్య ప్రదర్శనలు అందించి అందరినీ ఆకట్టుకున్నారు. ఆంగ్ల భాషలోనే నిర్వహించిన ప్రదర్శనలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమానికి కేశంపేట్ మండల మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.. ఇలాంటి ఫెస్ట్‌లు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదపడతాయి. ఆంగ్ల భాషపై పట్టు సాధించడానికి ఇవి మంచి వేదికలు అని అన్నారు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు



పెద్ద ఎత్తున హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. కార్యక్రమం చివర్లో ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రదానం చేసి అభినందించారు. ఈ ఆంగ్ల ఫెస్ట్ కార్యక్రమం విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతూ విజయవంతంగా ముగిసింది.

# వారాహి-ప్రత్యంగిరా-శరభేశ్వర స్వామి దేవాలయాల మహా ప్రారంభోత్సవం

- తెలంగాణ మంత్రులకు ఘన ఆహ్వానం



**హైదరాబాద్:ఏప్రిల్ 6;** తెలంగాణ రాష్ట్రంలోని సిద్దిపేట జిల్లా సమీపంలోని కుకునూరుపల్లి గ్రామంలో నిర్మాణం పూర్తిచేసుకుంటున్న శ్రీ శ్రీ శ్రీ వారాహి అమ్మవారు, ప్రత్యంగిరా దేవి, శరభేశ్వర స్వామి దేవాలయాల మహా ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రముఖులను ఆహ్వానించే కార్యక్రమం కొనసాగుతోంది. ఈ దేవాలయ సముదాయం కుకునూరుపల్లి గ్రామంలో అత్యంత వైభవంగా రూపుదిద్దుకుంటోందని నిర్వాహకులు తెలిపారు. దేవాలయాల మహా ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఏప్రిల్ 29, 30 మరియు మే 1, 2 తేదీలలో అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖను, పశు సంవర్ధక శాఖ, యువజన మరియు క్రీడల శాఖ మంత్రివర్యులు వాకాటి శ్రీహరిని హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే--ఎంపీ కాలనీలో మంగళవారం మధ్యాహ్నం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ వారాహి ఉపాసకులు, వారాహి--ప్రత్యంగిరా--శరభేశ్వర స్వామి దేవాలయాల చైర్మన్ మాతృశ్రీ మమతమ్మ, అఖిల భారత పంచాయతీ పరిషత్ (న్యూఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు, అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు, మాతృదేవోభవ సత్సంగ్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.బి. శ్రీధర్ కలిసి మంత్రులను శాలువాలతో ఘనంగా సన్మానించి దేవాలయాల మహా ప్రారంభోత్సవానికి ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడుతూ, భక్తిశ్రద్ధలతో వారాహి-ప్రత్యంగిరా-శరభేశ్వర స్వామి దేవాలయాలను నిర్మిస్తున్న దేవాలయాల చైర్మన్ మాతృశ్రీ మమతమ్మ సేవలను ప్రశంసించారు. ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. దేవాలయాల మహా ప్రారంభోత్సవ కార్యక్రమానికి తప్పకుండా హాజరవుతామని పేర్కొన్నారు. కుకునూరుపల్లి గ్రామంలో నిర్మితమవుతున్న ఈ దేవాలయ సముదాయం భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలవడంతో పాటు తెలంగాణ రాష్ట్రంలో ఒక ప్రముఖ పుణ్యక్షేత్రంగా అవతరించబోతుందని నిర్వాహకులు తెలిపారు.

## ' పట్నం ' మునిసిపాలిటీ అభివృద్ధికి

# నిరంతరం కృషి చేస్తా


- ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందించేందుకు కృషి
- ఇబ్రహీంపట్నం మున్సిపల్ వైస్ చైర్మన్ ముత్యాల శ్యామల భాస్కర్



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 7 ( నగరనిజం ) :** ఇబ్రహీంపట్నం మునిసిపాలిటీ అభివృద్ధికి నిరంతరం శక్తి,వంచన లేకుండా కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన మున్సిపల్ వైస్ చైర్మన్ ముత్యాల శ్యామల భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ... మున్సిపాలిటీని అన్ని విధాలా అభివృద్ధి చేయడమే తమ మొదటి కర్తవ్యమని అన్నారు. మున్సిపాలిటీలో అన్ని వార్డులను చక్కగా తీర్చిదిద్దే విధంగా ప్రయత్నం చేస్తామన్నారు. మున్సిపల్ సమస్యలు తమ వ్యక్తిగత సమస్యలుగా భావించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. మున్సిపాలిటీలో మౌలిక వసతులకు అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. మున్సిపల్ ప్రజలను గుండెల్లో పెట్టుకొని చూసుకునే బాధ్యత నాదేనన్నారు. మున్సిపాలిటీలో అన్ని వార్డులలో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ, త్రాగునీరు, వీధిలైట్లు తదితర వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. మాపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా చిత్తశుద్ధితో నిస్వార్థంగా ప్రజలకు సేవలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధిలో ముందుకు పోతామని చెప్పారు. గతంలో కౌన్సిలర్ గా ఎన్నో రకాల సేవలను అందించామని గుర్తు చేశారు. మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లతో కలిసి మున్సిపల్ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు. అన్ని వార్డులకు సమాంతరంగా నిధులను కేటాయిస్తూ, మున్సిపాలిటీని ప్రగతి పథంలో నడిపేందుకు నిరంతరం కృషి చేస్తామని చెప్పారు. మున్సిపాలిటీలో ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. మున్సిపల్ అభివృద్ధికి ప్రజలంతా సహకరించాలని వారు కోరారు.

# కోహెడ పండ్ల మార్కెట్ పై బీఆర్ఎస్ అబద్ధపు ప్రచారం మానుకోవాలి

- త్వరలో అంతర్జాతీయస్థాయి పండ్ల మార్కెట్ నిర్మాణానికి శంకుస్థాపన
- రైతులను, వ్యాపారులను మోసం చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీదే
- ఎమ్మెల్యే మల్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు
- బీఆర్ఎస్ నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకోం
- గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి
- తొర్రూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 7 ( నగరనిజం ) :** కోహెడ పండ్ల మార్కెట్ స్థలం పైన మాజీ మంత్రి హరీశ్ రావు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కాంగ్రేస్ నాయకులపై ఈర్ష్య భావజాలంతో అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి తీవ్ర స్థాయిలో ఆరోపించారు. మంగళ వారం తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలోని తొర్రూరు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో మార్కెట్ కమిటీ పాలకవర్గం సభ్యులతో కలిసి చిలుక మధుసూ దన్ రెడ్డి మాట్లాడారు... కోహెడలో పండ్ల మార్కెట్ కి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2011 సంవత్సరంలో కాంగ్రేస్ ప్రభుత్వం సుమారు 178:09 ఎకరాలు కేటాయించిందన్నారు. గడిచిన 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ఎలాంటి పురోగతి సాధించలేదని ఆరోపించారు. కొత్తపేటలో ఉన్న పండ్ల మార్కెట్ ను కరోనా వైరస్ పేరుతో కమీషన్లకు కక్కుర్తి పడి రాత్రికి రాత్రి 2020 సంవత్సరంలో ఎలాంటి జీవో జారీ చేయకుండా రోడ్డు మీదకి పంపించారని అన్నారు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎమ్మెల్యేలు కోహెడ కి సుమారు 5 కోట్లు కేటాయించి తాత్కాలిక టెంట్లతో ఏర్పాటు చేస్తే ఒక్క గాలివాన కు కొట్టుకుపోయిం దన్నారు. ఆ తర్వాత 2021 సంవత్సరంలో సుమారు 4 కోట్లు ఖర్చు పెట్టి కేటీఆర్ బినామీల మీద ఉన్న బాటసింగారం హెచ్ఎండీఏ లాజిస్టిక్ పార్కుకు తరలించారని తెలిపారు. వాళ్ళు అధికారంలో ఉన్నప్పుడు మార్కెట్ నిర్మాణం గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. ఇప్పుడు ఉన్న 178:09 ఎకరాల మార్కెట్ స్థలాన్ని మార్కెట్ ఎగుమతులు దిగుమతుల కోసం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ లకు అనుమతి కోసం టీజీఐఐసీకి ఇవ్వడం జరిగిందన్నారు. దీనిలో వేరే ఉద్దేశం లేదని చెప్పారు. ఇప్పటికే ఉన్న భూమికి అదనంగా సర్వే నంబర్ 169/1 లో సుమారు 239 ఎకరాలు కొహెడ మార్కెట్ కి ఇస్తూ రాష్ట్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపిం దన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించే విధంగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ కేంద్రాలు ఏర్పాటు చేయా లని, అంతర్జాతీయంగా ఎగుమతులు దిగుమతులు చేసేందుకు ఈ రెండు స్థలాలు ఉపయోగపడతాయని అన్నారు. హరీష్ రావు ఇతర సంస్థలకు భూములు ఇస్తున్నారన్న ఆరోపణలు పచ్చి అబద్ధాలు అన్నారు. పని లేని విమర్శలు చేస్తే సహించేది లేదన్నారు. త్వరలోనే కోహెడలో అంతర్జాతీయ స్థాయి పండ్ల మార్కెట్ కి శంకుస్థాపన చేస్తామని, రైతుల ఉద్యానవన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తామని చెప్పారు. ఒక స్థలం హోల్ సెల్ వ్యాపారం కోసమని, మరొకటి జాతీయ అంతర్జాతీయ మార్కెట్ ఎగుమతుల దిగుమతుల కోసమని చెప్పారు. రైతు సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ఇబ్రహీంపట్నం నాయకులు కోహెడ పండ్ల మార్కెట్ గురుంచి అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డా రు. రైతుల భూములు ఉంటే తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపా రులు, బీఆర్ఎస్ నాయకులతో సమావేశం పెట్టడం కాదని, దమ్ముంటే మార్కెట్ వ్యాపారులు రైతులతో మాట్లాడాలని సవాల్ చేశారు. మరో పదేండ్లు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీయే అధికారంలో ఉంటుందన్నారు. సమావేశంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాస్కర చారి, సభ్యులు బండి మధుసూదన్ రావు, పన్యాల జైపాల్ రెడ్డి, మేకం లక్ష్మి, గణేష్ నాయక్, మచ్చెందర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, నవరాజ్, వెంకటేశ్వర్లు గుప్తా, ఇబ్రహీం, పలువురు వ్యాపారులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE